
@sancharidaily
సంచారి గ్రూప్‌లో చేరడానికి ఈ క్రింది కోడ్‌ని స్కాన్ చేయగలరు.
Digital Sanchari Telugu Daily
డిజిటల్ సంచారి
Telangana
సోమవారం 16-09-2024 హైదరాబాద్
సంపుటిక : 2
సంచిక : 14
పేజీలు:02 వెల:3/-
అక్షరాన్నే బాటగా మార్చుకున్న తెలుగు దినపత్రిక
www.sancharidaily.com | news@sancharidaily.com

WANTED REPORTERS
విలేకరులు కావలెను
అతి తక్కువ సమయంలో తెలంగాణ మరియు ఆంధ్ర ప్రాంతాలలో ఎంతో ప్రజాదరణ పొందిన దినపత్రికలో పనిచేయుటకు జిల్లా ఇంచార్జీలు మరియు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను.
మీ పూర్తి వివరాలు వాట్సప్ చేయగలరు:-
73865 08092
డిజిటల్ సంచారి
అక్షరాన్నే బాటగా మార్చుకున్న తెలుగు దినపత్రిక



## బండి నెంబర్ ప్లేట్ లేకపోతే చీటింగ్ కేశా?

- పోలీసుల తీరుపై హైకోర్టు విస్మయం..

**సంచారి హైదరాబాద్ :** నంబర్ ప్లేట్ లేకుండా బండి నడిపిన వ్యక్తి పై వార్మినార్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. నాపై తప్పుడు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారని ఆ కేసులు కొట్టివేయాలని హైకోర్టుకి వెళ్లాడు వాహనదారుడు.. కేసు విచారణ జరిపిన హైకోర్టు వాహనదారుడిపై చీటింగ్ కేసు ఎలా పెడతారని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే నిబంధనల ప్రకారం జరిమానా విధించాలి లేదా కేసు నమోదు చేయాలి కానీ చీటింగ్ కేసు లాంటివి నమోదు చేయకూడదు అని పోలీసులు పెట్టి న సెక్షన్లను హైకోర్ట్ కొట్టి వేసింది.




## మహమ్మద్ ప్రవక్త బోధనలు యావత్ మానవాళికి దిక్సూచి

**సంచారి హైదరాబాద్ :** శాంతి, కరుణ, సోదరభావాన్ని చాటి చెప్పే ముహమ్మద్ ప్రవక్త బోధనలు యావత్ మనవాళికి దిక్సూచి లాంటివి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రవక్త బోధనలైనా, భగవద్గీత, బైబిల్ సారంశాలైనా మనకు చెప్పేది మంచి విషయాలే అని, విద్వేషాలు వదిలి శాంతియుతంగా జీవించడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ప్రస్తుత అధ్యక్షుడు, ప్రముఖ ఇస్లాం పండితుడు, రచయిత మౌలానా ఖలీద్ సైఫుల్లా రహ్మాన్ని రచించిన 'ప్రోఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

మిగితా 2లో



## ఇది సెమీ ఫైనల్స్ మాత్రమే.. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా ఫైనల్స్

**సంచారి హైదరాబాద్ :** అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటి వరకు మనం సెమీ ఫైనల్స్ వరకే వచ్చామని.. 2029 లో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే మనం ఫైనల్స్ అనీ సీఎం రేవంత్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చా రు. పార్టీ కార్యకర్తలు పని చేసి మమ్ముల్ని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలుగా గెలిపించారు. ఇప్పుడు టీపీసీసీ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కార్యకర్తలను జెడ్పీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులుగా గెలిపించాల్సిన బాధ్యత మాపై ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ఇక నుంచి మహేశ్ కుమార్ కార్యకర్తకలను సమన్వయం చేసి.. పార్టీని ముందజలో నడిపిస్తారని చేప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ క్యాడర్ ఇదే ఉత్సాహంతో పని చేయాలని సూచించారు.

రేవంత్ రెడ్డి టీపీసీసీ పదవిని మహేశ్ కుమార్ గౌడ్‌కు అప్పగించారు. ఆయన మాట్లాడుతూ.. 'పీసీసీ చీఫ్ గా హైకామాండఖీ ఇచ్చిన బాధ్యతలు నెరవేర్చ. ఇంద్రవల్లి దలిత గిరిజన దండోరాతో సమరశంఖం పూరించాము. అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీని రు.10లక్షల వరకు పెంచామన్నారు. వరంగల్ రైతు సంఘర్షణ సభతో రైతాంగానికి భరోసా ఇచ్చాం. రైతు రుణమాఫీ హామి ఇచ్చిన మాట ప్రకారం.. రూ.2లక్షల రైతు రుణమాఫీ అమలు చేశామన్నారు. రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిత్ల విద్యుత్ ఫ్రీగా ఇస్తున్నామని సీఎమ రేవంత్ రెడ్డి తెలిపారు. సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేస్తున్నామన్నారు.



### గణేష్ నిమజ్జనం రోజు మెట్రో సర్వీస్ టైం పొడిగింపు

మిగితా 2లో



### ఉత్తం కుమార్ రెడ్డి కాన్వాయ్ వాహనాన్ని ఢీకొని ఓ వ్యక్తి మృతి

మిగితా 2లో



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ..

మిగితా 2లో



### హైదరాబాద్‌లో 600 స్పెషల్ బస్సులు

మిగితా 2లో



## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన నిర్ణయం

- పార్టీ నుంచి మరొకరు సీఎం అవుతారు
- సీఎం ఎంపిక కోసం 2,3 రోజుల్లో పార్టీ సమావేశం

**సంచారి ఢిల్లీ :** ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తల మీటింగులో మాట్లాడుతూ నేను నిర్దోషిగా బయటపడే వరకు సీఎం పదవిలో ఉండనని రెండు రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు.. నవంబర్‌లో ఎన్నికలు నిర్వహించాలని అగ్నిపరీక్షకు సిద్ధంగా ఉన్నాని తరెలిపారు. కొత్త సిఎం ఎంపిక కోసం 2,3 రోజుల్లో పార్టి సమావేశం ఉంటుందని చెప్పారు.



## కరీంనగర్ జిల్లాలో సెల్యూలైటిస్ వ్యాధీ

- దురదతో మొదలై గాయంగా మారుతున్న వ్యాధి

**సంచారి కరీంనగర్ :** సెల్యూలైటీస్ వ్యాధి సాధారణ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షనే కానీ వ్యాధి తీవ్రతతో ప్రమాదకరంగా మరుతుంది. ఈ వ్యాధి ఎక్కువగా కాళ్లపై ప్రభావం చూపుతుంది. నిర్లక్ష్యం వహిస్తే శరీర భాగాలకు సోకే ప్రమాదం ఉంది. సెల్యూలైటిస్ వ్యాధి ఎక్కువగా వర్షాకాలంలో వస్తుంది. ఏటా పదుల సంఖ్యలో ఉండే ఈ వ్యాధి బాధితులు ఈ సారి వందల్లో ఉన్నారు. ఈ వ్యాధి సోకిన వారు వెంటనే చికిత్స చేయించుకుంటే మేలంటున్నారు వైద్యులు.



## నలుగురిపై వీధి కుక్కల దాడి.. ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలు

**సంచారి మంథని :** స్వర్ణపల్లిలో ఇంటిముందు ఆడుకుంటున్న చిన్నారులు మానస(2), వేసాన్ష్(3), వెంకటాపూర్లో గడ్డం మల్లేశ్ అతని కూతురిపై కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో వారు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను స్థానికులు మంథని ప్రభుత్వ ఆస్పత్రికి తరలిమచారు.

## గణేష్ నిమజ్జనం రోజు మెట్రో సర్వీస్ టైం పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి..)

**సంచారి హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ లో గణేష్ నిమజ్జనాలు, ప్రయాణికుల రద్దీ కారణంగా మెట్రో యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. నిమజ్జన ం రోజు (సెప్టెంబర్17)న అర్ధరాత్రి తర్వాత కూడా మెట్రో సర్వీసులు నడపనుంది. అన్ని మెట్రో లైన్లలో సెప్టెంబర్ 17న రాత్రి 1 గంట వరకు మైట్రో రైళ్లు అందుబాటులో ఉంటాయి. అన్ని లైన్లలో చివరి మెట్రో ట్రైన్ సెప్టెంబర్ 18న ఉదయం ఒంటి గంట వరకు ఉంటుందని హైచ్ఎంఆర్ఎల్ యండి ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల వరకు ప్రయాణికులు వారి గమ్యస్థానాలకు చేరుకూంటారు. ఖైరతాబాద్, లక్డీకాపూల్ మెట్రో స్టేషన్లలో అదనపు పోలీసులు, భద్రత ఉండ నుంది. అయితే ఖైరతాబాద్‌కు వచ్చే మెట్రో ప్రయాణికులు క్రమశిక్షణ పాటించాలని కోరారు. గణేష్ నిమజ్జనం ముగిసే వరకు అవసరాన్ని బట్టి అధిక ఫ్రీక్వెన్సీతో అదనపు రైళ్లు రద్దీ సమయాల్లో నడపనున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లలో అదనపు టిక్కెట్ కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు హెచ్ఎమ్ఆర్ఎల్ యండి ఎన్వీఎస్ రెడ్డి మరియు ఎల్&టీఎమ్ఆర్‌హెచ్ఎల్ యండి శ్రీ కేవీబీ రెడ్డి తెలిపారు. గత రెండు వారాలుగా హైదరాబాద్ మెట్రో రైళ్లు స్టేషన్లలో భారీ రద్దీ పెరిగింది. ప్రయాణీకుల సంఖ్య ప్రతీరోజు 5 లక్షల మార్కును దాటుతోంది. ఖైరతాబాద్ గణేష్ సందర్శకులు మెట్రో ప్రయాణీకుల రద్దీని మరింత పెంచారు. శనివారం ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌ను సుమారు 94వేల మంది ప్రయాణికులు ఉపయోగించారు. 39,000 ఎంట్రీలు మరియు 55,000 ఎగ్జిట్ నమోదయ్యాయి.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**సంచారి మాడ్గులపల్లి :** మాడ్గులపల్లి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కొండ ఎల్లయ్య రైతు గేదె విద్యుత్ షక్‌తో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మేత కోసం రోజు మాదిరిగానే చెరువు సమీపంలో మేత మేస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మరణించింది. గేదెకు యూడు రోజుల దూడ కలిగి ఉన్నది. సుమారు గేదె విలువ ఎనభై వేలు ఉంటుందని ఎల్లయ్య తెలిపారు. అధికారులు స్పంది ంచి వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ..

**సంచారి హైదరాబాద్ :** హైదరాబాద్‌లో తలపెట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందా?లేదా? అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ నేపథ్యంలో కేటీఆర్ సైతం ప్రభుత్వాన్ని ఇదే అంశంపై ప్రశ్నించారు. వెమటనే ప్రభుత్వం ఈ అంశంపై విధానపరమైన నిర్ణయాన్నివెల్లడించాలని డిమాండ్ చేశారు.



## నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు రైతుల్లో తీవ్ర ఆందోళన

**సంచారి నాగార్జునసాగర్ :** నల్లగొండ జిల్లా నడిగుడం మండలం, కాగిత రామచంద్రుపురం దగ్గర.. గండి పూడ్చివేత పనుల్లో అధికారుల అలసత్వం. ఆయకట్టు పంట పొలాలకు తప్పని సాగునీటి కష్టాలు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఇలాకలో అధికారుల అలసత్వం, పనితీరుపై రైతుల ఆగ్రహం. సాగర్ ఎడమ కాలువ గండి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రైతుల డిమాండ్.

# మహమ్మద్ ప్రవక్త బోధనలు యావత్ మానవాళికి దిక్సూచి

(మొదటి పేజీ తరువాయి..)

ముహమ్మద్ ప్రవక్త గారి బోదనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించే అవకాశం రావడం తన అదృష్టమని ముఖ్యమంత్రి అన్నారు. విదేశ భావనల నుంచి దేశాన్ని, పోరాడి సాధించుకున్న స్వేచ్ఛను కాపాడుకోవాలంటే ప్రవక్త చెప్పిన శాంతి మార్గమే ఆచరణీయమని పేర్కొన్నారు. రాజకీయాలు, ఎన్నికల్లో పరస్పం తలపడినా, అభివృద్ధి విషయం లో మాత్రం అందరితో కలసి పని చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మూసీ, ఈసా నదుల ప్రక్షాళన పనుల్లో స్థానిక ఎంఐఎం పార్టీ సహకారం తీసుకుంటున్నామని గుర్తుచేశారు. కులమతాలకు అతీతంగా పేదల సంక్షేమం, అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని తెలిపారు. రాబోయో 10 సంవత్సరాలు ప్రజా ప్రభుత్వానికి అన్ని వర్గాలు అండగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాక్షించారు. ఆరాం ఘర్‌లోని మెట్రో కన్వెన్షన్ లో జరిగిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎంతో పాటు ప్రభుత్వసల హాదారు మొహమ్మద్ షబీబ్ర్, హైదరాబాద్ ఎంపీ అసద్ ఒద్దిన్, టిమ్‌లీ స్ చైర్మన్ ఫహీం, పలువులు ముస్లిం పండితులు, ప్రముఖులు పాల్గొ న్నారు.

# బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే



**సంచారి మిర్యాలగూడ :** బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ విద్యుత్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా ఇంజనీర్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ డివిజన్ ఇంజనీర్ సంగేపు వేంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పత్రికా మీడియా ద్వారా ఆయన మాట్లాడుతూ.. అన్ని వృత్తుల కన్నా ఇంజనీరింగ్ వృత్తి చాలా భిన్నమైనదన్నారు. నిర్మాణ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం అందించే ఇంజనీర్‌ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమన్నారు. అభివృద్ధి పరంగా ముందుకు తీసుకువెళ్లడంలో ఇంజనీర్ల సహాయ సహకారాలు ఎంతో అవసరమని అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను ఆదర్శంగా తీసుకొని ఇంజనీర్లు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్, బీసీ విద్యుత్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు గంజి వెంకన్న, విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు గిరి, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకుడు విశ్వం ఐఎస్‌టిసి 327 నాయాకులు ఎం రమేష్ రెడ్డి, శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమ నాయాకులు, ముక్కుమూడి శ్రీనివాస్, రాంబాబు, వంశీ, చింత పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తం కుమార్ రెడ్డి కాన్వాయ్ వాహనాన్ని ఢీకొని ఓ వ్యక్తి మృతి

(మొదటి పేజీ తరువాయి..)

**సంచారి గరిడేపల్లి :** గరిడేపల్లి శివారులో తాసిల్దార్ కార్యాలయం సమీపంలో బైక్ ను ఢీకొన్న కారు. ఈ ప్రమాదంలో వెంకట్రాపురం గ్రామానికి చెందిన కీసర జీడయ్య (42) అక్కడికక్కడే మృతి చెందాడు. సీసీ కెమెతాలో రికార్డైన ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. బైకిస్టును ఢీకొన్న మంత్రి కాన్వాయ్‌లోని ఓ వాహనం. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతదేహంతో పీఎస్ ఎదుట ధర్నా చేసిన బంధువులు. మంత్రి ఉత్తం వచ్చి హామీ ఇవ్వాలని డిమాండ్.



## పాల ధరలు పెరుగుతున్నాయి..

**సంచారి :** దేశంలో ఇప్పటికే నిత్యవసరాలు ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. అయితే ఇప్పుడు కర్నాటక ప్రభుత్వం అక్కడి ప్రజలకు మరోషాక్ ఇచ్చింది. దీంతో సామాన్యుల జేబుకు చిల్లి పడనుంది. లీటర్ పాల ధర రూ.5 పెరగవచ్చని సమాచారం.. దీనికోసం సీఎం సిద్దరామయ్య ఎదుట ప్రతిపాదన పెట్టారు. సీఎం నంచి ఆమొదం వస్తే.. నియమ నిబంధనల మేరకు ప్రభుత్వం ప్రకటన తేదీ నుంచి పాల ధరలు పెరుగుతాయి. అయితే సీఎం సిద్దరామయ్య లీటరుకు 2 నుంచి 3 రూపాయల వరకు పెంచేందుకు అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పాలు లీటరు కొనుగోలు ధర రూ. 31 ఉండగా అమ్మకం ధర రూ.41 ఉంది. ఇప్పుడు అమ్మకం ధరను పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదనలు వచ్చాయి. ప్రభుత్వానికి ప్రతిపాదనలు వచ్చాయి. ఈ విషయంపై కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్) డైరెక్టర్‌లతో సమావేశం కావాలని.. సహకార మంత్రి కెడన్ రాజన్నను.. సీఎం సిద్దరామయ్య ఆదేశించారు.

## హైదరాబాద్‌లో 600 స్పెషల్ బస్సులు

**సంచారి హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా గణేష్ నిమజ్జనాల కోసం ఏర్పాట్లను పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అటు స్పెషల్ బస్సులను నడిపేందుకు ఆర్టీసీ సిద్ధమైంది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మంగళవారం 600 స్పెషల్ బస్సులు అందుబాటులో ఉంచినట్లు గ్రేటర్ హైదరాబాద్ ఈడీ తెలిపారు. బషీర్ బ్ఘా, ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్, లక్డీకపూల్, కూకట్ పల్లి, వనస్థలిపురం, లింగంపల్లి, పటాన్ చెరు తో పాటు పలు ఏరియాల్లో స్పెషల్ బస్సులు నడవనున్నాయి. ఇక ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ వైపు నిమజ్జనాలు చూసేందుకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. ఖైరతాబాద్ బడా గణేష్ మంగళవారం మధ్యాహ్నంలోపే నిమజ్జనం జరగనుంది. బాలాపూర్, ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనాల కోసం ఇప్పటికే రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. హైదరాబాద్ వ్యాప్తంగా 3 లక్షల వరకు వినాయక మండపాలు ఉన్నాయి. నిమజ్జనాల కోసం సిటీలో 73 పాండ్స్‌తో పాటుగా 5 పెద్ద చెరువుల దగ్గర ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం కోసం 140 స్టాటిక్ క్రేన్స్, 295 మొబైల్ క్రేన్స్, 160 గణేష్ యాక్షన్ టీమ్స్‌ను సిద్ధం చేసింది జీహెచ్ఎంసీ. మరోవైపు నిమజ్జనం రోజు 25 వేల మంది పోలీసులు బందోబస్తులో చేపడతాయని పోలీసులు ప్రకటించారు. హుస్సేన్ సాగర్ దగ్గర నిమజ్జనాలకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

TELANGANA MINORITIES RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS SOCIETY (TMREIS)

## ఉద్యోగులకు అందని జీతాలు

**సంచారి హైదరాబాద్ :** ప్రతినెల రెండో, మూడో వారాల్లో గురుకుల ఉద్యోగులకు వేతనాలు వేస్తున్న ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల్లో పని చేసే ఉద్యోగులకు ప్రతి నెల జీతలు ఆలస్యం. ప్రజా ప్రభుత్వం అంటూ అమదరికి ఒకటో తేదీనే వేతనాలు అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది కానీ, తమకు సగం నెల అయిపోయినా గురుకుల ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు అంటూ వాపోతున్న గురుకుల ఉద్యోగులు.